www.methukuseema news
Methuku Seema
# మెతుకు సీమ
నిత్యం - ప్రజల పక్షం
తెలుగు డిజిటల్ దిన పత్రిక
హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | మంగళవారం | 15 అక్టోబర్ 2024




Published from : Hyderabad,Sanagareddy
పేజీలు :06 వేల : 5.00

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

## ఫాక్స్‌కాన్‌కు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం - సీఎం రేవంత్ రెడ్డి

-కంపెనీకి అనే విధాల సహకారం అందిస్తాం
-ఎలక్ట్రిక్ లిథియం బ్యాటరీ విభాగాల్లోనూ పెట్టుబడులు పెట్టండి
-సంస్థ ప్రతినిధులతో ముఖ్యమంత్రి భేటీ
- కంపెనీ చైర్మన్ యాంగ్ లీయుతో వీడియో కాన్ఫరెన్స్
-కొంగరకలాన్ లోని కంపెనీ కార్యాలయాన్ని సందర్శించిన సీఎం




హైదరాబాద్,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చే కంపెనీలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించే విషయంలో ఎలాంటి అనుమానాలు అక్కరలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ముఖ్యమంత్రి హైదరాబాద్ శివారు కొంగరకలాన్‌లోని ఫాక్స్‌కాన్ కంపెనీని సందర్శించారు. ఫాక్స్‌కాన్ ప్రతినిధులతో సమావేశమై కంపెనీ పురోగతి, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఫాక్స్‌కాన్ ఇంటర్‌కనెక్ట్ టెక్నాలజీ సీఈవో, చైర్మన్ సిడ్నీ ల్యూ గారితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. కంపెనీకి కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పించడంలో అన్ని విధాలుగా సహకరిస్తామని మరోసారి భరోసా ఇచ్చారు. కంపెనీ విస్తరణలో భాగంగా తెలంగాణలో మరిన్ని విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని ముఖ్యమంత్రిగారు కోరారు. ముఖ్యంగా ఎలక్ట్రిక్, లిథియం బ్యాటరీ విభాగాల్లోనూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. సీఎం పర్యటన సందర్భంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి , ప్రభుత్వ ఐటీ విభాగం ఉన్నతాధికారులు, ఫాక్స్‌కాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పండుగ సమయంలో బస్సు ఛార్జీలు అధికంగా వసూలు చేయడం దుర్మార్గం - హరీశ్ రావు

- బతుకమ్మ, దసరాకు సొంతూళ్లకు వెళ్లిన వారి నుంచి ముక్కుపిండి వసూలు చేశారన్న హరీశ్ రావు
- జేబీఎస్ నుంచి సిద్దిపేటకు రూ.200 వసూలు చేశారన్న హరీశ్ రావు
- హన్మకొండ నుంచి హైదరాబాద్‌కు రూ.420 వసూలు చేశారని ఆగ్రహం

హైదరాబాద్,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : దసరా పండుగపూట ఆర్టీసీ బస్సు ఛార్జీలను అధికంగా వసూలు చేయడం దుర్మార్గమని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఇందుకు సంబంధించి హన్మకొండ – ఉప్పల్ క్రాస్ రోడ్స్, సిద్దిపేట – జూబ్లీ బస్ స్టాండ్‌కు ప్రయాణికులు ప్రయాణించిన బస్ టిక్కెట్లను ట్వీట్‌లో జత పరిచారు. పండుగ సమయంలో అధికంగా వసూలు చేశారన్నారు.

మిగతా 2 లో..



## కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు గట్టి షాక్!

- జానీ మాస్టర్ బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన రంగారెడ్డి కోర్టు
- అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల కేసులో అరెస్టైన జానీ మాస్టర్
- ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో జానీ మాస్టర్


2

## రాడార్ స్టేషన్ నిర్మాణంతో మూసీ నదికి మరణశాసనం రాస్తారా? - కేటీఆర్

- వికారాబాద్ జిల్లాలో రాడార్ స్టేషన్ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న కేటీఆర్
- తమపై ఒత్తిడి చేసినా రాడార్ ఏర్పాటుకు అంగీకరించలేదన్న మాజీ మంత్రి
- రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని ఆగ్రహం

మిగతా 2 లో..



## బాధ్యతలు స్వీకరించాక తొలిసారి... ప్రధాని మోదీని కలిసిన ఢిల్లీ సీఎం అతిశీ

- ఢిల్లీ అభివృద్ధి, సంక్షేమానికి కేంద్రం సహకరిస్తుందని ఆశిస్తున్నట్లు వెల్లడి
- ప్రధాని మోదీని కలిశానంటూ ఎక్స్ వేదికగా వెల్లడించిన అతిశీ
- సీఎం నివాసం కేటాయింపుపై ఎల్జీతో మాటల యుద్ధం నేపథ్యంలో ప్రాధాన్యత

ఢిల్లీ,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) :ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీ ప్రధాని నరేంద్రమోదీని కలిశారు. ఆమె సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి ప్రధానిని కలిశారు. ప్రధానిని కలిసిన అనంతరం ఆమె మాట్లాడుతూ... ఢిల్లీ అభివృద్ధి, సంక్షేమానికి కేంద్రం నుంచి పూర్తి సహకారం అందుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు.

మిగతా 2 లో..



## గాంధీ ప్రాంగణంలో ఎగిసిపడ్డ కన్నీటి కెరటం

- బావోదే గోల మధ్య గాంధీ ఆసుపత్రికి సాయిబాబా భౌతిక కాయం అప్పగింత
- తరలివచ్చిన వేలాది మంది ప్రజానీకం - హాజరై నివాళులర్పించిన వివిధ పార్టీల నేతలు


2



# గాంధీ ప్రాంగణంలో ఎగిసిపడ్డ కన్నీటి కెరటం






హైదరాబాద్,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : గనార్కులోని అమరవీరుల స్థూపం వద్ద ప్రొఫెసర్ సాయిబాబా పార్థివదేహానికి పలువురు నివాళులర్పిం చారు. సీపీఐ నేత నారాయణతో పాటు పలువురు వామపక్ష నేతలు అంజలి ఘటించారు. సాయి బాబా అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చారు. కామ్రేడ్ సాయిబాబా అమర్దహే, లాల్ సలాం, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. గన్ పార్కు వద్ద 5 నిమిషాల సంతాప సమావేశం ఏర్పాటు చేస్తామని కుటుంబసభ్యులు, అభిమానులు కోరగా.. పోలీసులు నిరాకరించారు. సాయిబాబా పార్థివదేహాన్ని అంబులెన్స్ లోనే ఉంచి నిర్వహిస్తామని చెప్పినా అనుమతివ్వలేదు. దీంతో సాయిబాబా అభిమానులు, పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం సాయిబాబా భౌతికకాయాన్ని మౌలాలిలోని ఆయన నివాసానికి తరలించారు. పుస్తకాలు కాకుండా సమాజాన్ని చదివేవారు మేధావులని సీపీఐ నేత నారాయణ అన్నారు. సాయిబాబా అలాంటి వ్యక్తి అని కొనియాడారు. గనాపార్కు వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. సాయిబాబాను పదేళ్లు అన్యాయంగా జైల్లో నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. దోషి ఎవరో తేల్చాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తికి లేఖ రాస్తామని నారాయణ చెప్పారు. సాయిబాబా భౌతిక కాయానికి మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీవు ఎమ్మెల్సీ కోదండరామ్ నివాళి అర్పించారు. జైలు నుంచి వచ్చిన కొన్నాళ్లకే సాయిబాబా మరణించడం బాధాకరమని హరీశ్రావు అన్నారు. సమాజంలో మార్పు, హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. హక్కుల కోసం పోరాడేవారిపై అక్రమ కేసులు పెట్టడం బాధాకరమన్నారు. సాయిబాబాపై కేంద్రం అణచివేత ధోరణితో వ్యవహరించిందని కోదండరామ్ తెలిపారు. ఆయన మృతికి కేంద్రం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ మౌలిక సూత్రాల అమలు కోసం సాయిబాబా పోరాడారని తెలిపారు. ప్రజాస్వామ్యవాదులంతా ఆయన నిర్బంధాన్ని ఖండించారని కోదండరామ్ గుర్తుచేశారు.

## పండుగ సమయంలో బస్సు ఛార్జీలు అధికంగా వసూలు చేయడం దుర్మార్గం -హరీశ్ రావు

మొదటిపేజీ తరువాయి బతుకమ్మ, దసరా పండుగ సమయంలో సొంతూళ్ళకు వెళ్లిన ప్రయాణికుల నుండి ముక్కు పిండి ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు.టిక్కెట్ ధర రూ.140తో జేబీఎస్ నుండి సిద్దిపేటకు వెళ్లిన ప్రయాణికుడు తిరుగు ప్రయాణంలో టికెట్ ధర రూ.200 చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అలాగే, హన్మకొండ నుండి హైదరాబాద్ సూపర్ లగ్జరీ బస్సు ప్రయాణం సాధారణ రోజుల్లో రూ.300 ఉంటే, పండుగ సమయంలో చార్జీని రూ.420కు పెంచారన్నారు."పండుగ సమయంలో కనీసం బస్సుల సంఖ్య పెంచకుండా, టిక్కెట్ ఛార్జీలు పెంచి తెలంగాణ ప్రజలకు పండుగ సంతోషాన్ని లేకుండా చేయడమేనా ప్రజాపాలన ముఖ్యమంత్రి ?" అంటూ ట్వీట్ చేశారు.

## కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు గట్టి షాక్!



హైదరాబాద్,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ బెయిల్ పిటిషన్‌ను రంగారెడ్డి జిల్లా కోర్టు కొట్టివేసింది. అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో జానీ మాస్టర్ అరెస్టయ్యాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైల్లో ఉన్నాడు.రంగారెడ్డి జిల్లా పోక్సో కోర్టులో ఇటీవల జానీ మాస్టర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా... విచారణ అనంతరం ఈ రోజు కొట్టివేసింది. జానీ మాస్టర్ అరెస్టయ్యాక నార్సింగి పోలీసులు కోర్టు అనుమతితో అతనిని నాలుగు రోజుల పాటు కస్టడీకి తీసుకొని విచారించారు

## రాడార్ స్టేషన్ నిర్మాణంతో మూసీ నదికి మరణశాసనం రాస్తారా? - కేటీఆర్

హైదరాబాద్,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ నిర్మాణంతో ఓ వైపు మూసీ నదికి మరణ శాసనం రాస్తూ మరోవైపు సుందరీకరణ ప్రాజెక్టు అంటారా? అంటూ రాష్ట్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా దామగుండంలో వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ రాడార్ స్టేషన్ ఏర్పాటును వ్యతిరేకిస్తున్నట్లు కేటీఆర్ వెల్లడించారు. వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ నిర్మాణంతో మూసీ అంతర్ధానమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమపై పదేళ్ల పాటు ఒత్తిడి చేసినప్పటికీ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు అంగీకరించలేదన్నారు. కానీ ఈ ప్రభుత్వం ఏ ప్రయోజనాలను ఆశించి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతోందని నిలదీశారు. రాడార్ స్టేషన్‌కు వ్యతిరేకంగా పర్యావరణవేత్తలతో కలిసి పోరాడుతామని హెచ్చరించారు.జనావాసాలు లేని చోట ఇలాంటి రాడార్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అలాంటి వ్యవస్థను తెలంగాణలో ఏర్పాటు చేయడం ఏమిటి? అని ప్రశ్నించారు. దామగుండంలో రాడార్ స్టేషన్‌ను తమ పార్టీ వ్యతిరేకిస్తోందన్నారు. గంగానదికి ఒక న్యాయం... మూసీకి ఒక న్యాయమా? అని మండిపడ్డారు.

## హైదరాబాద్ నగర మేయర్ పై కేసు నమోదు



హైదరాబాద్,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : చట్టం ముందు అందరూ సమానమే అన్నట్లుగా బతుకమ్మ సంబరాల్లో శబ్ద కాలుష్య నిబంధనలను ఉల్లంఘించినందుకు గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అనుమతించిన సమయానికి మించి, ఎక్కువ శబ్ద తీవ్రతతో పాటలు పెట్టారని బంజారా హిల్స్ పోలీసులు సుమోటాగా స్వీకరించి మేయర్ గద్వాల విజయలక్ష్మిపై కేసు నమోదు చేశారు. ఈ పరిణామం తెలంగాణ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. వాస్తవానికి మేయర్ విజయలక్ష్మి ప్రస్తుతం అధికార కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. బీఆర్ఎస్ పార్టీ ద్వారా గెలిచి మేయర్‌గా ఎన్నికైన విజయలక్ష్మి ఈ ఏడాది మార్చి చివరి వారంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షీ, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మరోపక్క నిబంధనల విషయంలో రాజీపడకుండా పోలీసులు వ్యవహరించిన తీరును ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## జమ్మూకశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన రద్దు



జమ్మూకశ్మీర్,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : ఇటీవలే ఎన్నికలు జరుపుకున్న కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జమ్మూకశ్మీర్‌లో రాష్ట్రపతి పాలనను రద్దు చేసింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదివారం పొద్దుపోయాక అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. జమ్మూకశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన రద్దు అయిందని, తద్వారా కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమం అయిందని గెజిట్ నోటిఫికేషన్‌లో కేంద్ర హోంశాఖ పేర్కొంది. అక్టోబర్ 31, 2019న జారీ చేసిన మునుపటి ఆర్డర్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు వెల్లడించింది. తాజా ఉత్తర్వులు వెంటనే అమల్లోకి వస్తాయని వివరించింది. ఈ మేరకు విడుదల చేసిన గెజిట్‌పై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేశారు.జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2019లోని సెక్షన్ 54 ప్రకారం ముఖ్యమంత్రి నియామకానికి ముందు అక్టోబర్ 31, 2019 నాటి రాష్ట్ర పాలనకు సంబంధించిన ఉత్తర్వులను రద్దు చేశామని గెజిట్ ఉత్వర్వులో ప్రభుత్వం పేర్కొంది. కాగా ఆగస్టు 5, 2019న ఆర్టికల్ 370 రద్దుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన కొనసాగిన విషయం తెలిసిందే.

## మంత్రి కొండా సురేఖను వదలని వివాదాలు



హైదరాబాద్,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ మంత్రి కొండా సురేఖను వివాదాలు వదలడం లేదు. తాజాగా ఆమె మరో వివాదంలో చిక్కుకున్నారు. సమంత నాగచైతన్య విడాకుల వ్యవహారంపై ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదం కావడం, ఆ వ్యాఖ్యలకు పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో కొండా సురేఖ తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకుంటున్నట్లు ప్రకటించడంతో పాటు క్షమాపణలు కూడా చెప్పారు. అయినప్పటికీ నటుడు నాగార్జున కోర్టులో పరువునష్టం దావా వేశారు. ఈ వివాదం మరువకముందే మంత్రి సురేఖ మరో వివాదంలో చిక్కుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వెళ్లి తన అనుచరులను ఎందుకు అరెస్టు చేశారంటూ మంత్రి సురేఖ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే .. వరంగల్ జిల్లా గీసుకొండ మండలంలోని ధర్మారంలో మంత్రి కొండా సురేఖ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వర్గీయుల మధ్య ఆదివారం వివాదం నెలకొంది. దసరా పండుగను పురస్కరించుకుని ధర్మారంలో కొండా సురేఖ అనుచరులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో రేవూరి ఫోటో లేకపోవడంతో ఆయన వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆ ఫ్లెక్సీలు ధ్వంసం చేశారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కొండా సురేఖ అనుచరులు ..రేవూరి వర్గీయులపై దాడికి పాల్పడ్డారు. దీనిపై రేవూరి వర్గీయులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో గీసుకొండ పోలీసులు కొండా సురేఖ వర్గానికి చెందిన ముగ్గురుని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు చేసిన ఆ ముగ్గురిని విడిచిపెట్టాలని డిమాండ్ చేస్తూ వరంగల్ %-% నర్సంపేట ప్రధాన రహదారిపై కొండా వర్గీయులు ధర్నా చేశారు. చివరకు సమస్యను పరిష్కరిస్తామని సీఐ మహేందర్ హామీ ఇవ్వడంతో కొండా అనుచరులు ధర్నా విరమించారు. మరో పక్క తన వర్గీయులైన ముగ్గురిని గీసుకొండ పోలీసులు అరెస్టు చేయడంపై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే ఆమె నేరుగా గీసుకొండ పోలీసులు స్టేషన్ కు చేరుకున్నారు. తన అనుచరులను ఎందుకు అరెస్టు చేశారంటూ నిలదీశారు. మంత్రి పోలీస్ స్టేషన్‌కు వచ్చారని తెలియడంతో పెద్ద సంఖ్యలో ఆమె అనుచరులు అక్కడకు చేరుకున్నారు.

## టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ హాల్ టికెట్లు విడుదల

హైదరాబాద్,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల హాల్ టికెట్లు సోమవారం (అక్టోబర్ 14) విడుదలయ్యాయి. ఓ వైపు అభ్యర్థులు మెయిన్స్ వాయిదా వేయాలని డిమాండ్ చేస్తుంటే.. మరోవైపు టీజీపీఎస్సీ వడివడిగా పరీక్షల నిర్వహనకు ఏర్పాట్లు చేస్తుంది. ఇప్పటికే పరీక్షలకు ఏర్పాట్లు కూడా పూర్తిచేసింది. ఈ క్రమంలో ఇవాళ టీజీపీఎస్సీ హాల్‌టికెట్లను విడుదల చేసింది. అభ్యర్థులు తమ వివరాలను వెబ్ సైట్లో నమోదు చేసి, డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇక గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరుగనున్నాయి. హైదరాబాద్ పరిధిలోనే ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇప్పటికే కమిషన్ స్పష్టం చేసింది. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మొత్తం 563 గ్రూప్ 1 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే.ఇప్పటికే ప్రిలిమ్స్ పరీక్షలను నిర్వహించిన కమిషన్ మెయిన్స్ పరీక్షల నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తుంది. ఇందుకు సంబంధించిన గైడ్‌లైన్స్ కూడా విడుదల చేసింది. మెయిన్స్ పరీక్షలు మొత్తం 7 పేపర్లకు ఉంటాయి. తొలిరోజు పరీక్షకు తీసుకెళ్లిన హాల్ టిక్కెట్‌నే మిగిలిన ఆరు పరీక్షలకు తీసుకెళ్లాల్సి ఉంటుందని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. రోజుకో కొత్త హాల్ టిక్కెట్‌తో వెళితే అనుమతించేది లేదని స్పష్టం చేసింది. అలాగే ప్రతిపరీక్ష రోజు హాల్ టిక్కెట్‌పై ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా సంతకం చేయాలని తెలిపింది. నియామక ప్రక్రియ పూర్తి అయ్యేవరకు ఈ హాల్ టికెట్‌ను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించింది.మరోవైపు గ్రూప్ 1 ప్రిలిమ్స్‌కు సంబంధించి దాఖలైన పలు కేసులపై హైకోర్టు తుది తీర్పును మంగళవారం వెల్లడించనుంది. ఆయా కేసుల్లో ఇప్పటికే విచారణను పూర్తిచేసిన హైకోర్టు తీర్పును మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు తీర్పు వెలువరించనుంది. ఈ తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫైనల్ 'కీ'లో తప్పులున్నట్టు తాము ఆధారాలతో సహా కోర్టుకు సమర్పించామని, కాబట్టి తమకు అనుకూలంగా తీర్పు వస్తుందని అభ్యర్థులు భావిస్తుంటే.. మరోవైపు తెలుగు అకాడమీ పుస్తకాలు ప్రామాణికం కాదని, వికీపీడియా, గూగుల్ ఆధారంగా ఫైనల్ 'కీ'ని రూపొందించామని టీజీపీఎస్సీ హైకోర్టుకు తెలిపింది. ఇలా ఎవరి ధోరణిలో వాళ్లు తామే కరెక్ట్ అనేలా వాదోపవాదాలు వినిపించారు. ఇప్పటికే గ్రూప్ 1పై హైకోర్టులో 15కుపైగా కేసులు ఉన్నాయి. వీటిలో ఫైనల్ 'కీ'పై వేసిన కేసు అత్యంత కీలకంగా మారింది.

## సినీ నటుడు రాజేంద్రప్రసాద్ ను పరామర్శించిన కేటీఆర్



హైదరాబాద్,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : ప్రముఖ సినీ నటుడు రాజేంద్రప్రసాద్ ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. హైదరాబాద్ లోని రాజేంద్రప్రసాద్ నివాసానికి వెళ్లిన కేటీఆర్ ఆయనను ఓదార్చారు. ఇటీవల రాజేంద్రప్రసాద్ కూతురు గాయత్రి గుండెపోటుతో మృతి చెందిన సంగతి తెలిసిందే. 38 ఏళ్ల వయసులో ఆమె హఠాన్మరణానికి గురయ్యారు. హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందారు. రాజేంద్రప్రసాద్ ను ఇప్పటికే పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పరామర్శించారు. ఇరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సంతాపాన్ని తెలియజేశారు.

# సంగారెడ్డి అంటేనే జగ్గారెడ్డి - జగ్గారెడ్డి అంటేనే సంగారెడ్డి

**-సంగారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి ఆయనకే సొంతం - సంగారెడ్డి అభివృద్ధి చెందాలంటే సోలోగా ఎదిగిన మాస్ మహా లీడర్ జగ్గారెడ్డి తోనే సాధ్యం అంటున్న సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు - తాను ఎమ్మెల్యేగా అధికారంలో ఉన్నా లేకున్నా ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ప్రజల కష్టాలను తీర్చే ఏకైక లీడర్ మాస్ మహారాజ్ మన జగ్గారెడ్డి - సంగారెడ్డిలో ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఒకసారి మన మెతుకు సీమ పత్రిక ద్వారా నెమరు వేసుకుందాం.**



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : " సంగారెడ్డి అంటేనే జగ్గారెడ్డి" జగ్గారెడ్డి అంటేనే సంగారెడ్డి "అనే నానుడి సంగారెడ్డి నియోజకవర్గ ప్రజల నోట్లో ఎప్పుడు ఆడుతూనే ఉంటుంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత కెసిఆర్ సీఎం అయ్యారు. హరీష్ రావు ఆర్థిక శాఖ మంత్రి హోంశాఖ మంత్రి వంటి పదవులలో ఉన్న కూడా మాజీ సీఎం కెసిఆర్ ను హరీష్ రావును కూడా లెక్కచేయకుండా తన డైలాగులతో తన దిమ్మతిరిగే కౌంటర్లతో వాళ్లను సైతం భయపట్టిచ్చిన ఏకైక యంగ్ డైనమిక్ లీడర్ మాస్ మహారాజ్ జగ్గారెడ్డి అని సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు గొప్పగా చెప్పుకుంటారు.

## రాజకీయ జీవితం

తొలిసారిగా బీజేపీలో కౌన్సిలర్గా కెరీర్ ప్రారంభించిన ఆయన ఆ తర్వాత మున్సిపల్ చైర్మన్ అయ్యారు. 2004లో టిఆర్ఎస్ పార్టీ నుంచి సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన




ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. మళ్లీ రెండోసారి 2009 కాంగ్రెస్ వాటి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి తిరిగి ఘన విజయం సాధించి మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచారు. తర్వాత తెలంగాణ ఉద్యమం సమయంలో మాజీ సీఎం కేసీఆర్ సారధ్యంలో ఉద్యమం ఉగ్రరూపం దాల్చి మాజీ సీఎం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపడంతో తెలంగాణ రాష్ట్రం అట్టుడికి పోయింది. ఆ సమయంలో శ్రీమతి సోనియాగాంధీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు . ఇచ్చిన మాట ప్రకారం పార్లమెంటులో బిల్లు పాస్ అయి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ మొదటి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి ఆయనే సీఎం అయ్యారు. ఇది ఆయనకు తెలంగాణలో చెరిగిపోని మచ్చగా, దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని మాట తప్పిన విషయంలో కెసిఆర్ విఫలమయ్యారని రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిన విషయమే . రాష్ట్ర యువజన తర్వాత దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. 2014లో మళ్లీ సంగారెడ్డి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసిన జగ్గారెడ్డి ఓడిపోయారు. ఆ తర్వాత ఆయన వెంటనే 2014లో మెదక్ ఎంపీగా (లోక్సభ నియోజకవర్గం) నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఓటమి చవిచూసినాయన ఏనాడు కుంగిపోలేదు బాధపడలేదు నియోజకవర్గ అభివృద్ధి తన ధ్యేయమని అతను 2015లో మళ్లీ కాంగ్రెస్‌లో చేరాడు. తర్వాత కాంగ్రెస్ పార్టీ నుంచి మళ్లీ 2018లో ఎమ్మెల్యేగా పోటీ చేసి చింత ప్రభాకర్ పై విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఆయన ప్రతిపక్షంలో ఉన్నా కూడా అసెంబ్లీలో పంజా విసిరిన సింహంలా ఆయన స్పీచ్ అసెంబ్లీని గడగడలాడించాడు. ఇప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరిగిన సంగారెడ్డికి మెడికల్ కాలేజ్ కావాలని పట్టుబట్టి మరి సంగారెడ్డి నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కే దక్కింది. అదేవిధంగా తను ఆర్థికపరంగా ఇబ్బందులకు గురవుతున్న కానీ ఎక్కడ జనకకుండా అసెంబ్లీలో సంగారెడ్డి వరకు మెట్రో కావాలని కోరున్న ఏకైక దమ్మున్న నాయకుడు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి. తర్వాత 2023లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఆయన ఓటమీ చవిచూశారు. తన జీవితంలో గెలుపోటములు సహజమని ఏనాడు కూడా కుంగిపోకుండా నిరంతరం ప్రజలలో ప్రజాక్షేత్రంలో ప్రజలకు సహాయపడే ఏకైక నాయకుడు జగ్గారెడ్డి. 2023లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రస్తుతం అయిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గ కొనసాగుతూ సంగారెడ్డి అభివృద్ధి కోసం ప్రత్యేకంగా సీఎం రేవంత్ రెడ్డి ద్వారా నిధులు తీసుకొస్తూ సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారు.



## సంగారెడ్డిలో ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు


ఒకప్పుడు సంగారెడ్డి పాత బస్టాండ్ వరకే పరిమితమయ్యేది కానీ జగ్గారెడ్డి మున్సిపల్ చైర్మన్ అయినప్పటి నుండి దినదిన అభివృద్ధి చెంది సంగారెడ్డి చౌరస్తా వరకు అభివృద్ధి చెందింది. ప్రస్తుతం సంగారెడ్డి హైదరాబాద్ వరకు కూడా కలిసిపోయింది. అయితే ఆయన ఎమ్మెల్యే గెలిచిన తర్వాత సంగారెడ్డి పట్టణంలో రాజీవ్ పార్క్ మరియు మహబూబ్ సాగర్ చెరువును మినీ ట్యాంక్ బండ్ మార్చి సంగారెడ్డి రూపురేఖలు మార్చారు. సంగారెడ్డి నే కాకుండా ఆటో సదాశివపేటలో కూడా మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సంగారెడ్డికి నూతన కలెక్టరేట్ భవనాన్ని తీసుకువచ్చి సంగారెడ్డి నియోజకవర్గానికి వన్నెతెచ్చారు. అనంతరం ఆయన ఐఐటి హైదరాబాద్ వంటి సంస్థలను కూడా సంగారెడ్డికి తీసుకొచ్చిన ఘనత జగ్గారెడ్డికి తగ్గింది. వీటన్నిటి వల్ల ఎంతోమందికి ప్రస్తుతం కూడా ఉపాధి కలిగి తమ కుటుంబాలు బాగుపడ్డాయని సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు ఇప్పటికీ జగ్గారెడ్డిని వాళ్లు తినే అన్నం మెతుకుపోయిన జగ్గారెడ్డి పేరు ఉంటుందని గుర్తు చేస్తారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2010లో ఆయన ఎమ్మెల్యే ఉన్నప్పుడు సంగారెడ్డికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం కొనికేటి రోశయ్యను తీసుకొచ్చి మహబూబ్ సాగర్ చెరువును మినీ ట్యాంక్ బండ్ సుందరికరణ కోసం డైరెక్ట్ గ నిధులు కేటాయించి సంగారెడ్డిలో ఈ మినీ ట్యాంకుబండ్ ను పర్యాటకగా కేంద్రంగా మార్చారు. ఈ మినీ ట్యాంక్ బండ్లో 2010 నుంచి 2014 వరకు ఇందులో స్టీమర్లు పడవలు ట్యాంకుబండ్ పైన సేద తీర్చు కోవడానికి బల్లాలు చేయించాడు. ట్యాంక్ బండ్ పైన బీటీ రోడ్డు వేయించి ట్యాంక్ బండ్ చుట్టూ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేసి ఉదయం సంగారెడ్డి ప్రజలు వివిధ గ్రామాల ప్రజలు ఈ ట్యాంక్ బండ్ పైన వాకింగ్ కు వచ్చి ఎక్సర్సైజ్ చేసే వాళ్ళు. ఉదయం 9 ,10 గంటలు దాటిన తర్వాత ఈ ట్యాంకుబండ్ పైన కి ఎంతో మంది పర్యాటకులు వచ్చి పడవల లో స్టీమర్లలో తిరిగి ఆనందించేవారు. ఈ స్టీమర్లకు పడవలకు టిక్కెట్టు సిస్టం ద్వారా సంగారెడ్డి పట్టణానికి ఎంతో ఆదాయం వచ్చేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ మినీ ట్యాంక్ బండ్ ను మొత్తం తుంగలో తొక్కింది. అప్పటి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ఈ ట్యాంక్ బండ్ ను కాఫీ కొట్టి తన నియోజకవర్గమైన సిద్దిపేటలో కోమటి చెరువును ఆర్థిక శాఖ మంత్రి ఆనే కాబట్టి ఎన్నో నిధులు కేటాయించి ఉమ్మడి చెరువును అభివృద్ధి చేసి సంగారెడ్డిని మర్చిపోయారు. 2011లో మళ్లీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సీఎంగా ఉన్నటువంటి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని సంగారెడ్డి నియోజకవర్గానికి తీసుకువచ్చి రాజీవ్ పార్క్ ఏర్పాటు చేసి ఎంతోమంది ఎండాకాలంలో అక్కడ సీత విధంగా పార్కులో ఫ్యామిలీతో ఆదివారం సెలవు దినాల్లో వెళ్లి సంతోషంగా గడిపే విధంగా విధులు కేటాయించి రాజు పార్కును ఎంతో అభివృద్ధి



చేశాడు. దీని కూడా టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజీవ్ పార్క్ ను టిఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే ఉన్న చింత ప్రభాకర్ కూడా పట్టించుకోలేదు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఆలయంలో ఎమ్మెల్యే గెలిచిన చింత ప్రభాకర్ నియోజకవర్గ అభివృద్ధి మాత్రం శూన్యం. ప్రస్తుతం జగ్గారెడ్డి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మరోవైపు నిర్మల జగ్గారెడ్డి తెలంగాణ రాష్ట్ర టీజీఐఐసీ చైర్పర్సన్ విధులు కొనసాగిస్తూ సంగారెడ్డి నియోజకవర్గము కోసం వీరిద్దరూ కృషి చేస్తున్నారు. ప్రస్తుతం సంగారెడ్డి లో ఉన్న మినీ ట్యాంక్ బండ్ లో గుర్రపు డెక్కలు మొక్కలు మొలిచి ట్యాంక్ బండ్ అంతా నాశనమైపోయింది. దీన్ని మళ్లీ అభివృద్ధి చేసి రూపురేఖలను మర్చి పర్యాటక క్రిందంగా సిద్ధం చేసి అభివృద్ధి చేయాలని జగ్గారెడ్డి ప్రభుత్వం నుండి 500 కోట్లు సంగారెడ్డి అభివృద్ధి నియోజకవర్గం కోసం ఎదురు తీసుకురవడానికి ప్రయత్నం చేస్తున్నట్లు మా మెతుకు సీమ పత్రికకు అందిన సమాచారం. అభివృద్ధిలో కుంటుపడిన సంగారెడ్డి మళ్ళీ జగ్గారెడ్డి మరియు నిర్మల జగ్గారెడ్డి ద్వారా అభివృద్ధి చెందాలని సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.



జగ్గారెడ్డి ద్వారా సంగారెడ్డిలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడం వల్ల ఎంతో మంది విద్యార్థులకు ఇక్కడే స్థానికంగా సీట్లు వచ్చి తమ పిల్లల భవిష్యత్తు బాగుపడి మంచి డాక్టర్లు అవుతారని పిల్లల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్న వీరిద్దరికి భగవంతుని ఆశీస్సులు ఉండాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.





# ప్రజావాణి లో వచ్చిన ధరఖాస్తులన్నీ త్వరితగతిన పరిష్కరించాలి

- ప్రజావాణి, సీఎం ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి.
- ప్రజావాణి కి 35 దరఖాస్తులు...జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు .



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 35 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అట్టి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి, సీఎం ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా సత్వరమే పరిష్కారం చేయాలని సూచించారు. మీసేవ ద్వారా వివిధ సర్టిఫికెట్స్ కోసం దరఖాస్తు చేసుకున్నవారి ఆర్జీలను ఏ మాత్రం పెండింగ్ లో ఉంచకుండా వచ్చే వారం లోగా అన్ని పరిష్కారం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో 35, అందులో సెర్వే ల్యాండ్ రికార్డు 4, రెవిన్యూ 17, పంచాయతీ రాజ్ 2, డి ఆర్ డి ఏ 4, మెప్మా 3, మునిసిపల్ 01, సంక్షేమ శాఖలు 2, పోలీస్,01 వచ్చినవని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

---

# అంగరంగ వైభవంగా అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు మరియు నిమజ్జనం





సదాశివపేట,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట మండలంలోని మద్దికుంట గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నాడు అమ్మవారిని నిమజ్జనం చేయడం జరిగింది. నిమజ్జనృత్సవంలో భాగంగా డప్పు వాయిద్యాలతో, డీజే పాటలతో అమ్మవారిని ఘనంగా ఊరేగింపు నిర్వహించారు.గ్రామంలో పిల్లలు,పెద్దలు, మహిళలు నృత్యాలతో అందరిని అలరిస్తూ ఉత్సవ ఊరేగింపు అంగరంగ వైభవంగా కొనసాగడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పట్నం మాణిక్యం, చింత సాయినాథ్, పట్నం రవితేజ, మద్దికుంట గ్రామ మాజీ సర్పంచ్ ఆరిఫోధిన్ పాల్గొని యువకులతో పాటు నృత్యాలు చేయడం జరిగింది. ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన యువకులను అభినందించారు. ఉత్సవాల నిర్వహణకై గ్రామ మాజీ సర్పంచ్ ఆరిపోద్దిన్ లక్ష యాభై వేల రూపాయలను తన వంతు సహకారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేలూరి వెంకట్ రెడ్డి, కోలుకుందే గోవర్ధన్ రెడ్డి, తేర్పోలు విష్ణువర్ధన్ రెడ్డి, సాయికిరణ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తుల్జా రెడ్డి, గ్రామ యువకులు, పెద్దలు, మహిళలు భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది.

---

# అంగరంగ వైభవంగా అమ్మవారి ఊరేగింపు





హత్నూర,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని కాసాల గ్రామంలో దుర్గమ్మ ఆలయ పునర్ నిర్మాణంలో భాగంగా సోమవారం అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా ఆటపాటలతో భజనలు చేస్తూ పూర వీధుల గుండా అమ్మవారి ఊరేగింపు నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ దుర్గమ్మ ఆలయ పునర్ నిర్మాణం మొదటి రోజు కార్యక్రమాల్లో గోపూజ గణపతి పూజ శాస్తి వచనం అంకురార్పణ యాగశాల ప్రవేశం మంటపద్దేవత ఆరాధన అగ్ని ప్రతిష్ట హెూమం అమ్మవారి జలాధివాసం ప్రదోష పూజ కార్యక్రమాలు చేయడం జరిగిందని వారు తెలిపారు. అనంతరం అన్న దాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు మహిళలు దుర్గమ్మ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

---

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి




సిద్దిపేట జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గంలోని పాలు మండలల గ్రామాలు అప్పనపల్లి,ధర్మారం గ్రామలలో ఐకెపి ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా గొనె సంచులు,కవర్లను అందుబాటులో ఉంచాలని,లారీలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.

# నాలుగు సంవత్సరాల సమస్య పరిష్కారం

- రైతులకు పట్టాదారు పుస్తకం అందజేసిన కలెక్టర్ క్రాంతి వల్లూరు



కొండాపూర్,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : నాలుగు సంవత్సరాలుగా ధరణి పోర్టల్ సమస్య కారణంగా పట్టాదార్ పాస్ పుస్తకం కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్న రైతు కుటుంబాలకు సోమవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. సంగారెడ్డి జిల్లాలోని కొండాపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన కొల్ల లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, బల్వంత్ రెడ్డిలు గత నాలుగు సంవత్సరాలుగా ధరణి అమల్లోకి వచ్చినప్పటి నుండి నూతన పట్టాదారు పాసుపుస్తకం రాకపోవడంతో ఎలాంటి ప్రభుత్వ పథకాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయమే పలుమార్లు జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన ధరణి పోర్టల్ సమస్య కారణంగా సమస్య పరిష్కారం కాలేదు. గత రెండు నెలల క్రితం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ముగ్గురు రైతులు తమ సమస్యను కలెక్టర్ వల్లూరు క్రాంతి దృష్టికి తీసుకెళ్లారు. పట్టాదారు పాసుపుస్తకాలు అందగా ఎంతో మంది రైతులు ప్రభుత్వ పథకాలకు నోచుకోక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గంగారం గ్రామానికి చెందిన రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చేలా చర్యలు తీసుకొని సోమవారం రైతులకు తన చేతుల మీదుగా పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. దీంతో పట్టాదారు పాసుపుస్తకాలు అందుకున్న రైతులు లక్ష్మారెడ్డి, కొల్ల రామిరెడ్డి ,బల్వంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. తమతో పాటు తమ గ్రామ రైతుల సమస్యలు కూడా త్వరలో పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కి రైతులు విజ్ఞప్తి చేశారు.

---

# సంజీవనరావుపేట్ గ్రామంలో పర్యటించిన సిపిఐ బృందం

- పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వల్లనే రాద్ధాంతం
- హాస్పిటల్ చేరిన వారికి మెరుగైన వైద్యం ప్రభుత్వ అందించాలి
- స్పెషల్ ఆఫీసర్ని పంచాయతీ కార్యదర్శి సస్పెండ్ చేయాలి సిపిఐ డివిజన్ కార్యదర్శి ఆనంద్






నారాయణఖేడ్,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : సంజీవనరావుపేట గ్రామంలో సిపిఐ బృందం పర్యటించి గ్రామంలో ఉన్న సమస్యల పైన తెలుసుకోవడం జరిగింది. గ్రామంలో ఉన్న క్యాంపు లో ఉన్న పేషంట్లను పరామర్శించడం జరిగింది. అక్కడున్న డాక్టర్లతో మాట్లాడడం జరిగింది వారికి సరైన వైద్యం అందించి త్వరగా కోలుకునే విధంగా ధైర్యం చెప్పాలన్నారు అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇదంతా రాదంతం జరుగుతుందన్నారు ప్రభుత్వ అధికారులు స్పందించి ఉన్నతాధికా స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు ప్రత్యన్న ఏర్పాటు చేసి త్రాగునీరు అందించాలన్నారు. హాస్పిటల్లో ఉన్న పేషంట్లకి ప్రభుత్వమే బాధ్యత వహించి మెరుగైన వైద్యం అందించాలన్నారు నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శిని స్పెషల్ ఆఫీసర్ ని సస్పెండ్ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిరంజీవి పుప్పాల అశోక్ గణపతి అశోక్ రాము ఇసాక్ సామాజిక కార్యకర్త కొటారి నర్సింలు లక్ష్మణ్ సంజీవ్ గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

---

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : ఐకెపి కొనుగోలు కేంద్రం ద్వారా రైతుల నుండి వడ్లను కొనుగోలు చేసి సకాలంలో ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మార్కుక్ మండలంలోని ఎర్రవల్లి గ్రామంలో ఐకెపి ద్వారా ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అన్నారు. సన్నాలకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేందర్ రెడ్డి, ఐకెపి సిసి కవిత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్, ఉపాధ్యక్షులు యాదగిరి, తాజా మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి, ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణ, ప్యాక్స్ వైస్ చైర్మన్ బాలరాజు, ఐకెపి నిర్వాహకులు సంతోష, కవిత, నాయకులు, సుధాకర్ రెడ్డి, రాములు, రమేష్, బాలచంద్రం, రఘుపతి రెడ్డి, బాలనర్సయ్య తదితరులు ఉన్నారు.

---


# హరీష్ రావును కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్



సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : బీఆర్ఎస్ యువ నాయకుడు, ఏం డి ఆర్ ఫౌండేషన్ కో -ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ సోమవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును కలిశారు. జమ్మి పెట్టి దసరా శుభాకాంక్షలు తెలిపారు. నీకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని, ఇలాగే కష్టపడుతూ ముందుకు సాగాలని, తాత, తండ్రి పేరు నిలబెట్టాలని, అన్నింటా విజయం సాధించాలని హరీష్ రావు దీవించారు.

# పలుగు గడ్డ లో ఘనంగా దుర్గామాత నిమర్జనం

## - అంగరంగ వైభవంగా ఊరేగింపు



జగదేవపూర్ రూరల్,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : సిద్దిపేట జిల్లా జగదేవపూర్ దసరా నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా మండల పరిధిలోని పలుగు గడ్డ గ్రామం లో శ్రీ దుర్గా మాత యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీ దుర్గామాత అమ్మవారి విగ్రహం సోమవారం రంగ రంగ వైభవంగా ఊరేగింపు కనుల పండుగ కొనసాగింది. అంతకుముందు చేయి దుర్గ మాత చూసి డబ్బులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో పెద్ద జిల్లా అందరి సమక్షంలో సంప్రదాయంగా గంగమ్మ ఒడికి సాగనంపారు ఆటపాటలు కోలాటాలు డప్పు చప్పులతో అమ్మవారిని ఘనంగా ఊరేగింపు చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 1 మొదటి సంవత్సరం దుర్గా మాత అమ్మవారి శరన్నవరాత్రులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా నవరాత్రులు అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించామని 10 రాత్రులు ముగించుకొని సోమవారం రోజున అమ్మ వారిని నిమర్జనం చేస్తున్నామని తెలిపారు.అధిక సంఖ్యలో మహిళలు దాండియా ఆడుతూ చిన్నారులు,డిజె స్టెప్పులతో అలరిస్తూ అంగరంగ వైభవంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరారు.

# కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవ సభను జయప్రదం చేయండి

## - జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్




సంగారెడ్డి బ్యూరో,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : కల్లుగీత కార్మిక సంఘం 67 వ వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు సంగారెడ్డిలో కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రమేష్ గౌడ్ మాట్లాడుతూఉమ్మడి రాష్ట్రంలో 1957లో ఆంధ్రప్రదేశ్ గార్లలో కల్లుగీత కార్మిక సంఘం ఆవిర్భవించిందని, ఆనాటి దొరలకు భూస్వాములకు ఎదిరించి. ప్రభుత్వం వేలం పాటలనురద్దుచేసి, సొసైటీలను ఏర్పాటు చేసుకోవడం, చెట్టుపై హక్కు నౌకర్నామ రద్దు, ఎక్స్గ్రేషియా, పెన్షన్, పోరాడి సాధించుకున్నామని, పెద్దలు బొమ్మగాని ధర్మదీక్షం ఎస్ ఆర్ దాట్ల, దేశిని చిన్న మల్లయ్య తొట్ల మల్సూర్ బైరు మల్లయ్య, పేరుమల్ల జగన్నాథం బొలగాని పుల్లయ్య అమరవీరుల స్ఫూర్తితో కల్లుగీత కార్మిక సంఘం ముక్కువుని దీక్షతో పనిచేస్తుందనిఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత. కల్లు గీత కార్మికుల సంక్షేమం అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టాలో ప్రభుత్వానికి తెలియజేసి. ఈ 10 సంవత్సరాల కాలంలో అనేక హక్కులను, సాధించుకున్నామని, రెంటల్ రద్దు చేయడం, సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని వర్ధంతిని అధికారికంగా జరపడం ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహాన్ని పెడతామని చెప్పడం, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెడతామని ప్రకటించడం. ఈత తాటి చెట్ల పెంపకం ప్రభుత్వం చేపట్టడం, నీరా కేఫ్ ను ఏర్పాటు చేయడం, ప్రమాదాలు జరిగితే కార్పొరేషన్ నుండి ఆర్థిక సహాయాన్ని అందించడం, ఎక్స్గ్రేషియా 560 జీవో ప్రకారం ప్రభుత్వ భూమి సొసైటీలకు ఇవ్వాలని, కాటమయ్య రక్షణ కవచం లాంటివి కల్లుగీత కార్మిక సంఘంపోరాడిసాధించుకోవడం జరిగిందని వారు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 18న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు కల్లుగీత కార్మిక సంఘం 67 ఏళ్ల వార్షికోత్సవాలు సభ నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా కల్లుగీత వృత్తి ఉపాధి అవకాశాలపై సెమినార్ నిర్వహిస్తున్నామని. ఈ యొక్క సెమినార్ కు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ , రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ బీసీ సంక్షేమ శాఖ బూర వెంకటేశం గారు, నూతి శ్రీకాంత్ గౌడ్ గారు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, రంగు బాలలక్ష్మి గారు బీసీ కమిషన్ మెంబర్. రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఇతర సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొంటారని ఆయన అన్నారు, జిల్లాలోని గౌడ సోదరులు కల్లుగీత కార్మికులు శ్రేయోభిలాషులు, కల్లుగీత పారిశ్రామిక సొసైటీ అధ్యక్షులు అందరూ పాల్గొని ఈ యొక్క సభను జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, సంగారెడ్డి మండల ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, నాయకులు శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రివర్యులు శ్రీ తన్నీరు హరీష్ రావుని కలిసిన పట్నం మాణిక్యం మరియు పట్నం రవితేజ



సంగారెడ్డి,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లోని "అలయ్ బలయ్" కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రి వర్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు ని కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీ పట్నం మాణిక్యం డి సి సి బి వైస్ చైర్మన్ ఉమ్మడి మెదక్ జిల్లా మరియు పట్నం రవితేజ బి ఆర్ ఎస్ యువ నాయకులు

# హరీష్ రావును కలిసిన బిఆర్ఎస్ నాయకులు



రామచంద్రాపురం,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : మాజీ మంత్రి మరియు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును పటాన్చెరువు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు సోమవారం దసరా పండుగ సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, జిల్లా మాజీ గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ కుమార్ గౌడ్ మరియు పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హరీష్ రావును కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ని కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు గోపులారం ప్రేమానందం



కొండాపూర్,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం లోని అలయ్ బలయ్ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గోపులారం ప్రేమానందం పాల్గొని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ని కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ రాష్ట్ర నాయకులు, జి నగేష్ కొండాపూర్ మండలం టిఆర్ఎస్ పార్టీ నాయకులు బీసీ సంఘం జిల్లా జనరల్ సెక్రటరీ, బి రమేష్ సంగారెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహమ్మద్ బాబా , అరుణ్, రఘు, వర్ధన్ ,మధు , శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.


# కుంటలో పడి వ్యక్తి మృతి



హత్నూరం,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : ప్రమాదవశాత్తు కుంటలో పడి వ్యక్తి మృతి చెందాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దేవులపల్లి గ్రామానికి చెందిన ఎండి షఫీ(46) కాసాల శివారులోని ఎర్రకుంట వద్దకు వెళ్లగా ప్రమాదవశాత్తు కాలుజారి కుంటలో పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు. ఎటువంటి ఫిర్యాదు రాలేదని ఎస్ఐ సుభాష్ తెలిపారు.

# కొండాపూర్ మండల వ్యాప్తంగా దంచి కొట్టిన వాన

## - ఆవేదన చెందుతున్న పత్తి రైతులు
## - పలు గ్రామాల్లో నేలకొరుగుతున్న వరి పంటలు


మెతుకు– సీమ కొండాపూర్,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : కొండాపూర్ మండల వ్యాప్తంగా సోమవారం సాయంత్రం భారీ వర్షం దంచికొట్టింది. ఈ వర్షం వల్ల చేతికొచ్చిన పత్తి పంట తడిసి ముద్దయి మొలకలు వచ్చే పరిస్థితులు వచ్చాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ వర్షాల వల్ల చివరి దశకు చేరుకున్న వరిపంట కొన్ని గ్రామాల్లో నేలకొరిగింది. దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఏం చేయాలో అర్థం కాక బాధపడుతున్నారు. పెట్టిన పెట్టుబడి గంగలో కలిసిపోయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. తమ ప్రభుత్వమే ఆదుకోవాలని కొండాపూర్ మండలంలోని రైతులు తమ బాధను మెతుకు సీమ పత్రికతో సోమవారం తెలిపారు.

# సదాశివపేటలో భవాని మాత నిమజ్జన ఉత్సవాలు



సదాశివపేట,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : దసరా నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఆదివారం నాడు సదాశివపేట పట్టణంలో నెలకొల్పిన అమ్మవార్లను నిమజ్జన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. సదాశివపేట పట్టణంలోని చెన్న బసవేశ్వర మందిరం వద్ద శ్రీమాత్రే యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అమ్మవారిని నెలకొల్పి తొమ్మిది రోజులపాటు ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటూ, ప్రతినిత్యం ఉదయం సాయంత్రం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి, ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి అమ్మవారిని జల ప్రవేశం కార్యక్రమం పెద్ద ఎత్తున శోభయాత్రను, విద్యుత్ అలంకరణ, వివిధ కళాకారుల సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తూ, శాంతియుత వాతావరణంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ మాత్రే యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు భారీ ఎత్తున పాల్గొని అమ్మవారి ఊరేగింపును నిమజ్జన కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.

# కాటా శ్రీనివాస్ గౌడ్ కు దసరా పండగ శుభాకాంక్షలు తెలియజేసిన తాజా మాజీ సర్పంచ్ లు



గుమ్మడిదల,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : గుమ్మడిదల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ఇందుల సురేందర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ ఎం నరేందర్ రెడ్డి కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి దసరా పండగ శుభాకాంక్షలు తెలియజేశారు ఆకుల ఆంజనేయులు, మేకల యాదగిరి, పడమటి వెంకటరెడ్డి, కవ్వం రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, పోసుగారి శ్రవణ్ రెడ్డి, సంతోష్ రెడ్డి, పడమటి రవీందర్ రెడ్డి, సుధాకర్, ప్రభాకర్ రెడ్డి, నరేష్, కిట్టు, అజయ్, మురళి యాదవ్, సాయి యాదవ్, నవీన్ యాదవ్, కార్తీక్, దినేష్, దీక్షిత్, డప్పు శీను, పల్లె రమేష్, తుడుము లింగం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఎన్కేపల్లి గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు




సదాశివపేట,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : మండల పరిధి ఎంకేపల్లి గ్రామంలో సోమవారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో నృత్యాలు చేశారు.అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువతి, యువకులు పాల్గొన్నారు.

---

## పటాన్ చెరువులో సిపిఎం ఏరియా రెండవ మహాసభలు

- ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం
- మతోన్మాద రాజకీయాలను తిప్పి కొట్టాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్కారాములు పిలుపు





పఠాన్ చెరువు,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : పఠాన్ చెరువు లోని ఐలా భవన్లో సిపిఎం పటాన్ చెరువు ఏరియా రెండవ మహాసభలు ప్రారంభమయ్యాయి, దీనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు గారు హాజరై జెండావిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ప్రతినిధుల సభలో ఉద్దేశించి ఆయన మాట్లాడారు ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటాలను ఉదృతం చేస్తామని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు, ప్రజా సమస్యలు పరిష్కరించకుండా ఇతర సమస్యలను ముందుకు తేవడం సిగ్గుచేటని ఆయన అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం మతోన్మాద విధానాలను విడనాడాలని ఆయన హెచ్చరించారు, మతోన్మాదం పెరగడం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రజల మధ్య చీలికలు వస్తున్నాయని, ఈ చీలికల రాజకీయాలను బిజెపి మానుకోవాలని ఆయన హెచ్చరించారు, అలాగే కార్పొరేట్ విధానాలను కూడా మానుకోవాలని ఆయన హెచ్చరించారు . ప్రైవేటు విధానాలను మానుకోవాలని, ప్రజా సమస్యలు, రైతులు ,కార్మికుల సమస్యలన్నీ పరిష్కరించాలని ఆయన అన్నారు, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఏడూ గ్యారెంటీ లను అన్నిటిని అమలు చేయాలని, ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని ఆయన అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి మల్లేష్ మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై ఐక్యంగా పోరాడుదాం అని ఆయన అన్నారు ప్రజలను సమస్యల ప్రాతిపదిగా సిద్ధం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య పటాన్చెరు ఏరియా నాయకులు వాజీదలి పాండురంగారెడ్డి నాగేశ్వరరావు పెంటయ్య జార్జ్ సునీత లలిత బి వి ఆర్ కె రాజు రమణ రెడ్డి సురేందర్ రెడ్డి శాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

## అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం



సిద్దిపేట,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో ప్రజావాణి కార్యక్రమ నిర్వహణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు పరిష్కరించుకొవడానికి అర్జిదారులు ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కి అర్జి పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమం. సామాన్యులకు అందుబాటులో ఉండి తమ సమస్యలను విన్నవించుకుని పరిష్కరించుకొవడానికి ఒక చక్కని వేదిక ఈ ప్రజావాణి. సమస్యలు పట్టుకుని ఎంతో నమ్మకం తో కార్యాలయం కి వచ్చిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే విధంగా పని చేయ్యాలని జిల్లా అధికారులకు తెలిపారు. భూ సంబంధిత, ఆసరా పింఛన్లు ఇతరత్రా మొత్తం కలిపి 29 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ , డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కుల పంపిణీ



జహీరాబాద్,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బి.తుల్జమ్మ భర్త కిష్టయ్య రంజోల్ కి రూ.2 లక్షల 50,000 పద్మ భర్త భోజి రెడ్డి హద్నూర్ కి రూ.3,00,000/- లబ్ధిదారులకు ఆరగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకులు సత్యం ముదిరాజ్ ద్వారా సమాచారం తెలుసుకున్న శాసనసభ్యులు శ్రీ కోనింటి మాణిక్ రావు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ఓసి మంజూరు చేయించి మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా లబ్దిదారులు ఎమ్మెల్యే కి ,నాయకులకు , ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజా సమస్యల పై పోరాడేది ఎర్రజెండానే

- ఇండ్లు ఇండ్ల స్థలాలు భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలి
- ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం సమరశీల పోరాటాలు
- సిపిఎం జహీరాబాద్ ఏరియా మహాసభలో.. జిల్లా కార్యదర్శి




జహీరాబాద్,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : భూములు,ఇండ్ల స్థలాలు,కార్మిక కర్షక, ప్రజా సమస్యలపై పోరాడేది సిపిఎం ఎర్రజెండానే అని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం సిపిఎం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు .సిపిఎం జహీరాబాద్ ఏరియా 2వ మహాసభ భీమ భవన్ పంక్షన్ హాల్ లో జరిగింది. ఈ మహాసభల సందర్భంగా పార్టీ ఎర్రజెండా ను ఆవిష్కరించిన అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన పార్టీ అగ్రనేత కామ్రేడ్ సీతారాం ఏచూరి ఫోటోకు,జహీరాబాద్ ఏరియా నాయకులు ప్రకాష్, ఎసయ్యా ఫోటోలకు పూలమాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజు మాట్లాడుతూ పాలక పార్టీలు ఎన్నికల సందర్భంగా వాగ్దానాలు చేస్తూ గద్దెనెక్కినాక ప్రజలను మర్చిపోతున్నారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు, రైతులు ఉద్యోగులు ప్రజలకు వ్యతిరేకంగా విధానాల ని అవలంబిస్తూ అంబానీ ఆదాని లాంటి కార్పొరేట్ల కు ఊడిగం చేస్తుందని అన్నారు. ధరల పెరుగుదల అదుపు చేయటంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని విమర్శించారు. ప్రభుత్వంపై వస్తున్న సంతృప్తిని సైడ్ చేయడం కోసం మతోన్మాద ఎజెండాను అమలు చేస్తుందని అన్నారు. నిత్యవసర సరుకులు ధరలు రోజురోజుకు పెద్ద ఎత్తున పెంచి సామాన్య ప్రజల పై భారాలు వేస్తుందని అన్నారు. రాజ్యాంగం ప్రజాస్వామ్యం లౌకిక విలువలపై దాడి చేస్తుందని అన్నారు. వీటిని ప్రజలు ఐక్యంగా చెప్పి కొట్టాలని కోరినారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు అండగా సిపిఎం ఎర్రజెండా ఉంటదని అన్నారు. పేదల భూములు గుంజుకొని పెద్దలకు అప్పచెబుతున్నారని అన్నారు. ధరణిలో పేదల సైన్మెంట్ భూములకు నేటికీ అనేక గ్రామాలలో పట్టా పాస్ పుస్తకాలు రాలేదని అన్నారు. పేదలకు భూములు పంచింది, ఇళ్ల స్థలాల కోసం పోరాడింది కమ్యూనిస్టులు ఎర్రజెండానే అన్నారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నది సిపిఎం అన్నారు. సమస్యల పరిష్కారానికి పోరాటం తప్ప మరో మార్గం లేదని అన్నారు .ఈ సభలో సిపిఎం ఏరియా కమిటీ కార్యదర్శి రాంచందర్,కమిటీ సభ్యులు మహిపాల్, నర్సయ్య, చంద్రన్న, కనకరెడ్డి,సంగన్న, కౌది నర్సిములు, తుల్జరం, నరేష్,నర్సిములు, ఫహీమ్, శంకర్,దశరాత్, విరయ్య గౌడ్, రాజిరెడ్డి,సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

## తెగిపడ్డా కరెంట్ తీగలు - తప్పిన ప్రమాదం

- భారీగా స్తంభించిన ట్రాఫిక్ - రాకపోకలకు తీవ్ర అంతారాయం




జహీరాబాద్,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : గాలివానకు మండలంలోని పస్తాపూర్ వద్ద రహదారిపై సోమవారం సాయంత్రం కరెంట్ తీగలు తెగిపడ్డాయి. ఆ సమయంలో తీగలు పడిన ప్రాంతంలో ఎవరులేకపోవడంతో ప్రమాదం తప్పింది. భారీ ఈదురులు గాలులు వీచడంతో జహీరాబాద్ నుంచి ఝరాసంగం వెళ్లే ప్రధాన రహదారిలో పొలాలకు వెళ్లె కరెంట్ తీగలు తెగి రోడ్డుకు అడ్డంగా పడ్డాయి. ఆ సమయంలో అక్కడ ఎవరు లేరు. రోడ్డు గుండా వచ్చి పోయే వారు గమనించి ఎక్కడి వారు అక్కగే ఆగిపోయారు. ట్రాన్స్కో అధికారులకు సమచారం ఇవ్వడంతో సిబ్బంది వచ్చి రోడ్డుపై పడిన తీగలను తొలగించారు. అప్పటి వరకు ట్రాఫిక్ జాంతో జనం అవస్థలు పడ్డారు.

---

## ఆలాయి బలాయి తెలంగాణ ఉద్యమంలో ఎంతో స్పూర్తిని నింపింది



జోగిపేట్,అక్టోబర్ 15 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ ఉద్యమంలో ఎంతో స్పూర్తిని నింపింది అలలై బలై కార్యక్రమమని రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు విజయరామరాజు, నవాజ్ రెడ్డి కోల్పోవడం పార్టీకి తీరని లోటు అని మృతికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. దసరా పండుగ గ్రామ గ్రామం జమ్మి పెట్టుకుంటూ అలైబలై తీసుకునే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలదని కెసిఆర్ పాలనలో ఇలాంటి ఇబ్బందులు లేకుండా సాగిందన్నారు. కానీ నేడు సంగారెడ్డిలో కలుషిత నీరు తాగి ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. మేము మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందిస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదన్నారు. రైతుబంధు లేదు, బతుకమ్మ చీరలు లేవు, రుణమాఫీ మొత్తం కాలేదు పంద్రాగస్టు పోయింది. నిన్న తుమ్మల నాగేశ్వరరావు డిసెంబర్ 9 నాటికి పూర్తి చేస్తామని చెబుతూ కాలం గడుపుతున్నారని, ఇది కాంగ్రెస్ పాలన అని దుయ్యబట్టారు. ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నాడు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలు నే ఇచ్చి డబ్బా కొట్టుకుంటున్నాడని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రతిఏటా కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం రాష్ట్ర నిదర్శనమని కెసిఆర్ పాలన లో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండేదని నేటి ప్రభుత్వం అబద్దాలతో ప్రజలను వంచిస్తుందని అన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు.ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి. సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, అందోల్ నియోజకవర్గం మాజీ జెడ్పిటిసి లు, మాజీ ఎంపీపీలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు. నియోజకవర్గ మండల టిఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ లు. మాజీ ఎంపిటిసిలు. మున్సిపాలిటీ కౌన్సిలర్లు, తో పాటు నియోజకవర్గ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com